7683

ఆంధ్రసర్వస్వము

సచిత్రమాసపత్రిక

[illegible]

[illegible]

AN ILLUSTRATED MONTHLY
TELUGU MAGAZINE PUBLISHED

To Depict Andhra Genius

మహావాక్యము

[illegible]

రాజమహేంద్రవరము

సంపుటము ౧ సంచిక ౧౦

కృషీవలుడు

[కోటగిరి వీరబసవయ్యగారు]

సీ. విశ్వ ప్రాభాతికమున పుష్పములపంట
కల్లఁ దెఱ్ఱ్మగఁ జల్దిఁ బదిలఁబఱచి
కాడి మోపుఁ గొని రెండ్లఁ గట్టి ముల్లు
కర్ర భుజమున నిడి యేఁగు గాపుకుఱ్ఱ.

సీ. కల్పవృక్షాంబుగర్భ సంపాత పోలి
గాంచి కోటేరువేసి పగ్గములఁ జట్టి
ఎద్దుల మరల్చి వేవేగ యింటిదారి
వచ్చుచుండును మన కృషీవలుఁడు పురికి.

సీ. కంటకభూమి పాగలిచేతఁ బెకలించి
గొర్రు గుంటకచేత గుదురఁబఱచి
కరుణతఁ గాంచి విత్తనముల నాటించి
మైపాటులను గొంత వరపఁజేయు
పచ్చని మొలకపట్టుపాన్పవఁ బరగి భూ
తలమంబు నిండె సంపదలునిండ
సస్యవృద్ధిఁ జేయ కాలిచకాపు పి
ల్లదిగో వడిసెలఁబట్టి యేలను చిన్న

గీ. మంచెపైకెక్కి పిట్టల మరలవోలి
గొంతుసింపక పరపె దావంతరేమొ
కొండవాగుల కలియుక మండు దండా
వేఁగిరియేనిఁ బొలముల పేపదము.

చ. పృథుపుష్పాదరాంబుతోడ మది
కింపగు శ్రావ్యపుపాటఁ బాడవా
సుదతి మనోజ్ఞమైన మన
సుంబిగఁబట్టి విషాద భారగ
ద్గదరుతిఁ గంఠమెత్తి తమ
కంబున భారతమాతఁ గూర్చి యో
హోగలంమ గీత్తి కేవమయి
పోయిన పూర్వ స్వరాజ్య కాంతికో

ఉ. భారతమాత నీ ప్రకృతి
భారము దుస్థితిఁ జూచి యేడ్చెదో
వీరుడు గాంధిపుత్రుడు
విశ్వమయంబగు భక్తితోఁడ నీ
భారతమౌఁదీర్ప రాట్నముసుఁ
బట్టుక నూలు వడంకుచుండె నం
చారవనీమతల్లి ప్రణ
యాంజలిఁ బట్టుక పాటఁ బాడెదుస్.

అధ్యక్షులారా! భాషాపక్షపాతులారా!

కవులపట్టుబడ్డలైన విద్యాలంకారాలో వా [illegible] గ్రామమున వారికి కాటిపూవల ప్రస్తకము లభించెను. అందు కొన్ని గ్రంథములు కలవు. అవి యన్నియును ఆంధ్రుల కుపయుక్తమైనవిరో [illegible] చెప్పక తప్పదు.

౧. పావులూరి మల్లనామాత్య విరచితంబగు [illegible]. దీనికి నామాంతరము గణితశాస్త్ర [illegible]

౨. విఘ్నేశ్వరదండకము. రెండు [illegible] మాత్రమే యున్నది. ఈమండలములందుఁగల బ[illegible] లలోఁ బ్రాతఃకాలము పఠింపు నలవాటు గలదిదె కాని క్రొత్తదికాదు.

3. రంగదండకము. సంస్కృత [illegible] వర్యునిచే విరచితంబగు నట్టి భాషీయదండకము [illegible] ది. ఇది కర్నూలుమండలములఁగల [illegible] ను గ్రామవాసి [illegible] విర[illegible] తము. [illegible]

౪. కొన్ని చాటుపద్యములు.

౫. బిరుదావళులు.

౬. జాబులువ్రాయు వక్కాణలు.

ఇద్దాన్యాను [illegible] విషయంబులుంగల పుస్తకము మానున్నందు జాబులువ్రాయు వక్కాణలను అర్థిపలోకమునకు బరిచయము చేయువలయుననుసూహ జనించి యందువలన క్రమముగ వ్రాయుచున్నాము. ఇంకనుగల పద్ధతులు దిలకించి [illegible] తెలిసికొని సంతసించెదరు గాక. గ్రంథానుసరణముగనే వ్రాయుచున్నారేగాని [illegible] సమర్పింపలేదు.

కడప
మాఘశుక్ల ప్రతిపత్తు
25-1-25

పండితజనవిధేయుడు.
కావ్యతీర్థ, కవిభూషణ,
జనమంచి వేంకటసుబ్రహ్మణ్య
శర్మ

జాబులువ్రాయు వక్కాణలు

[జనమంచి వేంకటసుబ్రహ్మణ్యశర్మగారు]

౧

బలిజవారి వక్కాణ

స్వస్తి సమస్త త్రిభువన జనవినుత విపుల విజ్ఞాన వీర వీరావతార వీరసర్వాంగ, వీరగరుడ, వీర క్షేత్ర, వీరలక్ష్మీ నివాసంబైన మూడుమూర్తులకును మూలమూర్తియైన, గౌరీశ్వర దేవర కృపాకటాక్ష వీక్షణాలంకారులును, వీరధర్మప్రతిపాలకులును, పంచాశత్కోటి విస్తీర్ణ భూమండలంబున, వీరశాసన గుణగణాలంకారులును, వీర బలిజ సమయ ప్రతిపాలకులును, రాజరాజోత్తములును, నానాశక శిరోమణులును, భౌరుష ద్రవ్య సంపద్దేశ కాల వర్తమాన విశేషంబు తెలియువారలును, కార్యసిద్ధియును పంచాంగంబు తెలిసియుండువారలును, బ్రహ్మయజ్ఞ దేవయజ్ఞ మంత్రయజ్ఞ భూతయజ్ఞ మనుష్యయజ్ఞ పంచమహాయజ్ఞంబుల నడిపించువారలును, మనోవాక్కా[illegible] కర్మంబులందును, శుద్ధిగల వారలును, [illegible] మాత్రభేదను [illegible] గ్రహ, లబ్ధనాశన అసత్ప్రేక్ష్య కారం [illegible] పంచతంత్రంబు తెలియంగ జేర్చిన వారలును, హరిహరబ్రహ్మాదుల త్రిమూర్తి శరణాంభోజ సేవకారులును, శ్రీవాణీగిరిజాది శక్తిత్రయ వరప్రసాదకులును, వేదవతీ వేగవతీ గోదావరీ [illegible] సింధు [illegible] కృష్ణ [illegible] మహానదీ [illegible] ముక్తి స్థాన సేవకులును, నానావస్తు సంగ్రహణ నిపుణులును, కవివిద్వాంస పౌరాణికేతిహాస భటపరిహాస గాయకాది పరిపోషకులును, సామదాన భేదదండ చతురుపాయ సమర్థులును, మహామోహనేంద్రజాలను మహేంద్రజాల సప్త [illegible] గంధములును, చతుష్షష్టి విద్యాప్రవీణులును, సరససాహిత్య [illegible] భాషాభిజ్ఞులును, సాహసవిక్రమార్కులును, రణరంగవిజయస్తోత్రులును, కోరి యడిగిన కోరికలిచ్చువారును, బాహుబలభీములును, శరణాగత వజ్రపంజరులును, శరణన్న గాచువారలును, అధముడైనను వెదకి వేసికొని వచ్చేవారలును, సముద్రోపాఖండదయులును, [illegible] వేశ్యాభుజంగులును, పరసమయగర్వ నిర్ధూమధాములును, పరసమయ [illegible] మార్తాండులును, స్వసమయ ప్రతిష్ఠాపకులును, బిరుదవిక్రమ కంఠీరవులును, దీనజనరక్షకులును, [illegible] విద్యావిశారదులును [illegible] మలును, ఆచారానుష్ఠాన గణ్యులును, శివాచారాపేద సంపన్నులును, శ్రీసిద్ధేశ్వర గౌరీశ్వర దేవర దివ్య శ్రీపాదపద్మారాధకులయిన అభినవ జంబూద్వీపమహా [illegible] కనక [illegible] సువర్ణందిరామందిరంబైన, పృథ్వికి పుణ్యక్షేత్రంబైన శ్రీశైలానకు దక్షిణదిగ్భాగమునందొప్పు [illegible] మలుకాపురం పేట [illegible] శ్రీ [illegible] సిద్ధేశ్వర దేవర [illegible] స్వదేశ పరదేశ [illegible]

నానాదేశ అయ్యావళి ముఖ్యమైన చాలుమూలసమస్త ప్రభృతి శెట్టి రాయన మంత్రి భాస్కరాను మొదలయిన యాస్తై మూరు దేశం మహానాడు గారికి, మీతో బుట్టువులయిన తిథావిధగుణ విబుధాంకితు లయిన జలదుర్గం పేట సంగనాపన శ్రీబసవేశ్వర దేవర ముఖమంటపమందు రక్షించి వాసవాసీనులై కూడి కూర్చున్న స్వదేశ పరదేశ ఉభయ నానాదేశ అయ్యావళి ముఖ్యమైన చాలుమూలసమస్తప్రభృతి శెట్టి రాయన మంత్రి భాస్కరాను మొదలయిన యాస్తై మూరు దేశం మహానాడు గారు శరణార్థిన్, మేమున్న శుభం, మీసంతోషాతిశయాలున్ను వ్రాయించి పంపినట్లు రావలెను......

౨

బలిజ వారి వక్కణ. రెండవ విధము

శ్రీమతు సజ్జనసిద్ధ శివాచార సంపన్నులయిన, గురులింగజంగముపాద తీర్థ సేవకు లయిన, విభూతి రుద్రాక్ష కవచ మాలికాధారులయిన ఆచారానకు అగ్రగణ్యులయిన, శివాచారమకు సంపన్ను లయిన, పంచాక్షరీ మంత్రపఠన పరిపూర్ణహృదయు లయిన, పరవాక్య ప్రమాణజ్ఞులయిన, నీతిశాస్త్ర ధురంధరు లయిన, అనీతిశాస్త్రవిజ్ఞానాలకు లయిన, పరసమయ కోలాహాలు లయిన, స్వసమయవిశ్వాసకు లయిన, అంగ వంగ కళింగ కాశ్మీర కాంభోజ కరహాట మరాట భోజ మచ్ఛలలాట కురుకర ఘూర్జర కర్నాట కరుష ఆంధ్ర కేరళ మారసేన మొదలయిన ఛప్పన్నాన్న దేశాధీశ్వరు లయిన, లవణేక్షు సురాసర్పి దధిక్షీర శుద్ధోదకంబు లనియెడు సప్త సముద్రాల యందు ప్రవర్తింప చేసిన నిపుణు లయిన, జంబూప్లక్ష శాల్మలికుశ క్రౌంచ శాక పుష్కరంబు లనియెడు సప్తద్వీపంబుల ప్రవర్తించు కేన్పరు లయిన, వజ్ర వైడూర్య గోమేధిక పుష్యరాగ మరకత మాణిక్యంబు లనియెడు నవరత్న పరీక్షకు లయిన, చీని చీనాంబర ధారులయిన శ్రీబసవేశ్వర సాంప్రదాయకు లయిన మహామేరు కమాను లయిన గాల్లతిక్కి యాస్తై మూరు దేశం మహానాడు గారికి, కమాలాపురం యాస్తై యారు దేశం మహానాడు గారు శరణార్థి............

౩

గూఢముగా జాబులు వ్రాసే వక్కణానకు (లక్షణానకుగా) సూత్రము. అక్షర సమాఖ్యాలక్షణము

సామజ వేద శాస్త్ర శర
 శైల శరాచల రంధ్ర సోములన్
వేమరు వ్రాసి పంపిన ప్ర
 వీణులు మాట యజాబ్ధి భూమి భృ
త్తారరసాగ్ని బాణ శశి
 దంతుల వ్రాయుచు లెక్క లెన్నగా,
తామటు చేసుకొన్న చుట్టు మును
 దప్పక మాదిన గూఢసంఖ్యలన్.

ఇందుకు వ్యాఖ్యానము:—టీక. పూర్వార్థానకు వొద్దు.

సామజ ౮। వేద ౪। శాస్త్ర ౬। శర ౫। శైల ౭, శర ౫, అచల ౩, రంధ్ర ౯, సోమ ౧॥ ఇంకను ఉత్తరార్థానకువొద్దు. అజ ౯, అబ్ధి ౪, భూమి భృతు ౭, తార ౨, రస ౬, అగ్ని ౩, బాణ ౫, శశి ౧, దంతి ౮॥ ఈ ప్రకారము అక్షరాలు యెన్నికొమ్మని అఅక్షరాలు తిరిగి వుంచి వ్రాసి చదివితే ఆ గూఢమైన జాబు తెలిసేను. అందుల సంజ్ఞానుక్రమం యిది. పూర్వార్థము. ౮౪౬౫౭౫౩౯౧. ఉత్తరార్థము. ౯౪౭౨౬౩౫౧౮. ఇటువలె పూర్వోత్తరార్థాలు విచారించి అక్షరాలు వ్రాసి చదునగా సమర్పకమవును. యథాప్రకారంగా వ్రాసే ప్రకారం జాబు వ్రాసేది. ఈ మొదటి పద్యానకు ఆజాబు గూఢంగా వ్రాసే లక్షణమ్. ఆజాబు మొదటిఅక్షరము అదిగాను యెనిమిదో అక్షరం పద్యంలోని అక్షరాలు యెంచి ఆఅక్షరం ప్రతిజాబు వ్రాసేది. ఇదిగ్గను. సామజ యెనిమిదో అక్షరం వ్రాసేది. వేద

నాలుగో అక్షరం వ్రాసేది. ఆ క్రింద అదో అక్షరం వ్రాసేది. కర రెండో అక్షరం వ్రాసేది. క్రింద రెండో అక్షరము వ్రాసేది, కరా ఐదో అక్షరము, ఇట్లే ఐదుస. ఈ ప్రకారం చరణ చరణం వుండునట్లు వ్రాసేది. ఈ శ్లోకం తేటపడ తిరిగి ప్రతిజాబు వ్రాసే లక్షణము అభిప్రాయము తెలుసుకొనే సూత్రము. అక్షరాలు తొమ్మిదో అక్షరము మొదలగునవి. ఈ ప్రకారము ఆ శ్లోకములు పట్టి తిరిగి వ్రాసే మొదటివిధము ప్రకారం పాంక్తముగా అక్షరాలు జతకూడును. "అప్పుడు అందుల అభిప్రాయం తేటపడును"

అబకా మకయాచారా ॥ జలటావడశంవహా
తిసదావాణాశం పతు ॥ ము త్యేతే రావణాలిపి.

ఇది రెండవ క్రమం.

౪

తనఖా పరువానా వ్రాసే లక్షణమ్

సుజాయా సామ స్నేహ పూర్వకముగా ... కోట బయి నాయకు యువతి నాగమ్మ [illegible] బూకేటి దానందుదిరం విలాసా లేసమ్మ ౧౧౩ సలి దుర్ముఖినామసంవత్సర ఆశ్వయుజ శుద్ధ వ్రాయి చియిచ్చిన తనఖా పరువానా, శ్యాదతు పనహా [illegible] దకు [illegible] బయలు శాహి రాకు గాను అల హిసాబు ౪౨. ఛప్పన్నపట్టణము అయిదు మాన్యాలు కల్యాయిచ్చినారం. అదాచేసి కబుజాల వనాలుతీస కొనేది. ౮౧ పైలామాహే కవ్యాలో సన్న జాలు కవ్యాలా.

శ్రీసుబ్బానాయకరంగనాయకప్రభువిషయనవరత్నమాల

[దేవరాజ సుధీమణిగారు]

శ్లో. శ్రీరాష్ట్రాం నవరత్న దీపకలికా శృంగారమా తిష్ఠతి
సుబ్బానాయక రంగనాయక గృహే సూర్యేందు కాన్త్యుజ్జ్వలా
ప్రోత్తుంగేషు శరాలిరాశి షుకశః స్వర్ణాద్రి శృంగాద్రిమాత్
యామూర్ధ్వేభ్యో రజతే తరాంతర వధూ హేలావతా రోత్సవః.

శ్లో: అకన్దోద్వేల పూరాః సకలమమ వపాం అత్రితా స్త్రిప్రవారాః
ఆశాన్తాక్రాన్తి పూరాః కలిత సుర నదీవారి కల్లోలహారాః
శోభావ్యత్యాకరా హారావర కరవిసరక్షీర కర్పూరహారాః
సుబ్బారంగక్ష్మ విభోర్వర్ణిత విలసితాః కుత్రకీర్తి ర్విహారాః.

శ్లో. కొల్లంపల్లమ్మ సాజలనిధేః పూర్ణిమాచన్ద్రి బిమ్బః
పుణ్యశ్రేణీ పరిణతి పదం పెన్నబూర్పేట భాజామ్
పాశ్రీదేశోబహులతర పసాం చెంచునాయ స్యకస్య
సుబ్బానాయ ప్రభుగయ మహోస్సా శిరంగప్ప నాయః.

శా. శ్రీమంతుండవు, గుణోన్నతుండవు, కరుణా
సింధుండవు, సద్బంధుండ
త్యాగాది ప్రదనాథరూపుడ దమ్మిక
స్వాంతస్థితిన్ ... దుక్
[illegible]
[illegible]

భామామండల పుష్పబాణుడవు
సుబ్బానాయకరంగారయన్.

సీ. సకలజనంబులకు బల్లగాయను ఆర్క
బాంధవుండే లోక బాంధవుండు,
నిత్యుల లక్ష్మితో నిచ్చలు దగుపూరు
[illegible]

పుణ్యాబ్జనాభి ప్రోచి కాపాడి పెంచు
దేవ్యమందే విబుధేశ్వరుండు
బహుళశక్తిదీప్తిగాంచి పరిఢవిల్లెడు నుదై
శాక్యమునిదే సుజైవాత్మకుండు
అహమహమిక పొగడెదవారు కేకోదయా
భోగకళలధనళ భూరికీర్తి
శైలకోకిలమార్గవర్తి, సుప్రభాయ
చారుమూర్తి, విభవసంక్రాంతి

తే. ఆమహనీయ తిమ్మఁడల
నారదు నగ్రజభక్తియందు నా
రాముని పిమ్మట [illegible]
రంబు సమాశ్రిత రక్తియందు నా
రాముని యుద్ధనిమ్మఁడు ప
రాక్రమ విక్రమ భక్తియందు నా
రాముని కృష్ణదమ్ముఁడగు
రింగపనాయుఁడ మేటినాయుఁడై.

సీ. ఉదయించు దివ్యని వదనారవిందంబు
వంతు వ్యామూర్తి మరందరసము
విహరించు దివ్యని రసవాగ్రరంగంబు
వహుమంజు శారదానర్తనంబు
విరచించు దివ్యని చారితరాజాగ
[illegible]వంబునను రమా విలసనంబు
[illegible] కమనీయదాన వి
లాసంబు కల్పకల్పాసురభిని
వరదు [illegible] మదమారణంబు [illegible]
[illegible] లాంఛన రక్తి

నాయకుండౌర కామినీ వక్షకునకు
నాయకుండైన రంగప్ప నాయకుండు.

శా. సోమార్కప్రతిమాన మూర్తులగుచున్
సొంపారు నాథుండు
భూమాన్యాక్ సుఖసౌఖ్య భాగ్యులగు చు
వ్వాభాసుండు దయ్యండు
విహారితిలాస వైభవముతో
శ్రీనాథ చందత్రిప్పా
నామ్మగ్రంబున బొమ్మకట్ల వెలకొ
సామ్రాజ్య ధాడేయులై.

సీ. సప్త మహాద్వీప సాగర సహితమై
ధాత్రి దానెందాఁకఁ దనరు నంతు
ధాత్రిమహోపద్మ తిలకల్గి కాలీల
నామేరు వెందాఁక వలయు నంతు
మహాసంకర కృతినీరాజనార్చి నా
కూర్చంబు వెందాఁకఁ [illegible]
సూర్యకరా శ్లేష శోభితాకారుడై
చంద్రుండు వెందాఁకఁ జదలఁ బరఁగు

గీ. దనకుమందు రంక దాఁక ఆ వంశాబ్ధి
వృద్ధితో మహోన్నతివృద్ధితోడ
శ్రీసమృద్ధితోడఁ జెందు సుస్థిరాయ
రంగనాయభూపులు రాజవిభులు.

గీ. మీకు దీర్ఘాయువు [illegible] కలిగెడుగాక
మీకుఁ గులవృద్ధియుఁ గాంతి [illegible]
మీకు సామ్రాజ్యమా [illegible]
మీకు శుభమా [illegible]

నా తండ్రిని రక్షింపుము

[కొత్తపల్లి సూర్యారావుగారు]

ఈ చిన్న కథను వేదనాయ, సౌర్యశేవ, [illegible] [illegible] [illegible] [illegible] [illegible], తమప్రమంటు, మహాపాపము మొదలగు [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. కలదు [illegible] [illegible] [illegible] [illegible] సౌర్యశేల [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] దగిన ఫల [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] సంస్కృతములకు [illegible] [illegible] [illegible]

గాలు—ఇక్ష్వాకుని నామకరణము చేయఁబోయి పేరు గ్రామ్యముగా నున్నదని సందేహించితిని. చిన్నతనములో మాతృమూర్తి గ్రంథము లెన్నియైన వ్రాయవచ్చును గాని తగిన పేరులు దొరకవని చెప్పినాఁడు. పేరులోనే కథ నాచవలయును. పేరులోనే జనులనాకర్షించు శక్తియున్నది. పేరులోనే భక్తి యిమిడి యుండవలెను—అతి విస్తరము కూడదు. ఇందు శృంగారమున్నది. వీరమున్నది. భయానకమున్నది. యుద్ధమున్నది. కరుణరస మున్నది. కొందరికి గ్రామ్య [illegible] హాస్యరసముగానో బీభత్సముగానో కనఁబడు వీరమున్నది. పద్యాదులలో [illegible] కథ యొకటి పెట్టవలెనని తలంచుచు, సాహసించి యొక్కడనో కొంచెము మూలము పట్టుకొని, యల్లుకొను తీగవలె ప్రసరించునని పేరులు పెట్టినాఁడను. చెప్పఁబోవునది యొకటి, చెప్పెడునది యొక్కటి—పేరేమని పెట్టవలయునా యని— తోఁపక కథ [illegible] పెట్టితిని—సందర్భవశమున నొక్కచో "నాతండ్రిని రక్షింపు" మని యొకరొకరితో పలికిన మాట చక్కగా నుండునని యదియు సమాధానమై దానినే శీర్షికగాఁ బెట్టినాఁడను.

మన దేశములోఁ బూర్వమునుండియు క్షత్రియులు లేక రాజులు—సర్వసామాన్యముగాఁ బ్రభువులు శస్త్రాస్త్రవేత్తలు, నాయుధోపజీవులునుగా నున్నారు. రాజులున్న పురములలో నాయుధాగారములు, సాముగరిడీలు ప్రసిద్ధముగా నుండెను. గజపతులు, జగపతులు, నరపతులు, మహీపతులు, అశ్వపతులు నిట్లెందరో ప్రసిద్ధికెక్కిన ప్రభువులు మన దేశమునఁ బరాక్రమమైన జీవులుండిరి. యున్నారు. కళింగదేశమున కొక్కప్పుడు రాజధాని యైనదో [illegible] "వారిధికిటే [illegible] నాధులు" [illegible] సముద్రము నొద్దున నున్న [illegible] పట్టణము సింహళ ద్వీపములో నున్న [illegible] [illegible] [illegible]

నాఁడించుచున్నాను. మీరు [illegible] రాజధాని నగర [illegible] కెరింపక, పేరెందుకు—కథమాత్రమే [illegible]—కథమాత్ర మెందుకని ప్రశ్నించువా—[illegible] ముకళింగరాష్ట్రమో [illegible] వెలసినది [illegible] యూహించినారు. ఎవ్వరిపని [illegible] మను మానఁగూడదు. ఆదేశములో రాజగిరి యను పురము గలదు. అందుఁ జంద్రకుండను బలశాలి—[illegible] కాలి—ప్రసిద్ధుఁడు నగు రాజుండెను. ఉత్కళదేశమునకు దండయాత్ర వెడలెను. కటకమును [illegible] తదధీశు నతనిఁ జేసికొని యారాజునకుఁ గుడిఁ [illegible] భీమసాహసుని, ఆతని చెల్లెలు రాధను, [illegible] [illegible] గోపీనాథ [illegible] పుత్రుని—మంత్రిగొంద [illegible] దీసికొని వచ్చెను. ఇట్లు చేసినఁ గటకమునకుఁ [illegible] కాలముఁ దనకు లొంగియుండునని యెంచెను. [illegible] మందురో [illegible] గాని, [illegible] కొన్నప్పుడు [illegible] గుండెలు [illegible] బంధువులను—జన్మభూమిని తొలఁగించి [illegible] గొనివచ్చుట—తెచ్చినవారి [illegible] గాని వచ్చిన వారి [illegible] [illegible] రముగా నుండునని కనఁబడును. దోషులను ద్వీపాంతరము పంపుటలోను విరోధులను జన్మస్థానము విడిపించి తెచ్చుటలోను భేదము కలదు.

రాజగిరి యుల్లంక దూగమున నుండఁగా [illegible] చందముఁడు, భీమసాహసుఁడు మొదలగు వారిని [illegible] ములలో బంధించి వాద్యఘోషములతో జయపతాకము ముందేనుఁగుపై నడువ నూరేగించి కోటసుఁ [illegible] యూవరిన్ని నగరమునఁ జని [illegible] పురికిఁ జూపించవలెను. ఊరేగింపులో [illegible] లను [illegible] శస్త్రాస్త్ర [illegible] వారిని [illegible] యుండిరి. పురము వీధులు జనసమ్మర్దముగా [illegible] [illegible] [illegible]

యము వెళ్లిపోయినపిమ్మట వీథులవెంట మేళతాళముల స్త్రీపురుషులా బాలవృద్ధము నిండియుండెను. నారాయణస్వామి గుడియొద్ద ప్రస్థానము రాగానే యాచారప్రకారము జయపతాకమునకుఁ బూలదండలు వైచి యారతి యిచ్చి యొక్క వైష్ణవస్వామి ప్రసాదము ను రాజమందిరమునకుఁ బంపించెను. ఊరంతయుం బట్టికట్టిన పిమ్మట రాజాజ్ఞప్రకారము నిర్బంధితులను చీకటికొట్లలోఁ బెట్టించిరి. భీమపాత్రుఁడు, రాధ, గోపీనాధపాత్రుఁడు వీరిని గూర్చి చందమామ రాజునకుఁ జెప్పెను. రాధను పుత్రికి దాసినిగా [illegible] భీమపాత్రుని కుమార్తెకు శస్త్రాస్త్ర వినోదములం జూపు నాటకశాలగా నేర్పఱచెను.

రాధను జూడఁగానే రాజకుమారిక హృదయము కరఁగెను. నేనీమె నేను చెప్పితినా! దుర్గ దుర్గ! అపరిమానఁ గౌఁగిలించుకొనియెను. రాధ దుర్గ పాదములపైఁ బడినది. నీవు నాకుఁ జెల్లెలవు. నీప్రియుని నిన్నుఁ గూర్చెద నని దుర్గ యభయమిచ్చెను. చెప్పినట్లు వారిద్దఱు నక్కచెల్లెండ్రవలె నుండిరి. భీమపాత్రుఁడు విరాటుని యింటిలో నున్న భీముని పాత్రమును వహించెను. దేఁవిడి మిసుకలను బట్టుచున్నది. చిత్రము! "సుందరం పురుషం దృష్ట్వా" యోషితః. దుర్గకు భీమునిపై ననురాగము కలిగెనుగదా! భీమపాత్రుఁ డేమి చెప్పినాఁడా! తన హృదయమునకుఁ బనిచెప్పక యుండవలసినదాయెను. ఈయిరువుర హృదయములను దెల్లకాగితములపై వ్రాయఁబడిన ప్రేమాక్షరములను దుడిచివేయుటకే యితరుల భయ మనస్థిరస్థాపకము (గబ్బుకొందును) సమర్థము కాకుండెను. వారముకొక్కసారి మాత్రము వీరల యన్యోన్యసందర్శనమునకు రాజాజ్ఞ యగుటచే నితరసమయములలో మనస్సులను శృంఖలములే వారి యూరటకుఁ గారణము లగుచుండెను. కారాగారములోని దుక్కటుల కందఱకును భోజనము [illegible] మాటలాడుకొనుటకు సెలవిచ్చిరి. [illegible] వారమునకొక్కసారి [illegible] [illegible] అప్పుడు భీమపాత్రుఁడు

మంత్రికుమారుఁడు చాటునుండి చూచెను. అతని నేదో యాలోచించుచున్నవానినిగా గ్రహించెను. నీవు వచ్చిన పని యేమి. యాలోచించుచున్న దేమి, ఖాళీకివచ్చి పోలీసుకి మాటలాడుచుంటివా! ఇంతకాలమునుండి యూరక గనిపట్టుకొని యున్న మిమ్ము గొక్కపెట్టఁ దలఁచినాఁడనా యని యెదుటఁ బడి నిలిచెను. పోరా! నీవెవ్వఁడవు నేనెవ్వఁడను, నీతో నాకుఁ బనియేమి, నీపని నీవు చూచుకొమ్ము భీమపాత్రుఁడు మంత్రి పుత్రుని నిరసించెను. ఎన్నఁడా యదృష్టమెన్నఁడును దాఁపగలఁ దను భీమపాత్రుని కర్తవ్యభావమునను మంత్రికుమారుఁడు స్వస్థానబలమునఁ జేయి చేయి కలుగఁబోయెను. అనవాలు తెలియుని యట్లు కంఠము కత్తి తోట్టించి పాత్రుఁడు విడిచిపెట్టెను. రేపు నాపని నేను జూచుకొందునని వెడలి కుపితుఁడై యేగెను.

దుర్గ, యింటఁ బడుకపైఁ బరుండి యొక విచారములో మునిఁగి యుండెను, నేను నీతో మాటలాడవలయును, సాయంకాలము తోటలోఁ గలిసికొమ్మని భీమపాత్రునికి వార్తనంపెను. దానికి పాత్రుని యేకాంతవిచారము. ఆనాటి వెన్నెలలో వారి సంభాషణను, హృదయైక్యము వారికే విదితము. దుర్గా! యని పిలిచిన ప్రియుని వాక్యమునకు గద్గదముగ చూచునప్పటి ముఖవికాసము—ఏమి! యెవ్వ రెవని ముల వర్ణించి నాపేర చిత్రించిచూపెదరో చూతము! ఊఁ! అని చేయి పట్టుకొన్నది. కాదు గాని, యింకొకమాట భీమపాత్రుని దుర్గ యడిగి పిలువ నిండు— ఊ:- అపొందిక గాదు. ఇంకొకమాటు దుర్గకు యోగ్య విఘ్నమును జూడనిందు— ఊ:- అవిశ్వాసము గాదు. తెచ్చిపెట్టుకొన్న చెప్పటికి నెరవుతే. నేను నీచేతిలోని దానవే యని యూహ చూపిన యనురాగము గంధకరణములకే చెలియగును భీమపాత్రుని పరిగంధమునకే యేలుకొ. ఎప్పుడో తినబోఁడు గరక గాజా— యని యొక్కడో [illegible] తప్పక జరుగనని చూడకున్నను మంత్రి [illegible] ప్రాణశక్తిని యిచ్చితి [illegible]

విజయదశమికి రాజాస్థానములో నాయుధపూజ జరుగును. భీమాంబలపతికి వినోదముగా జరగుచుండె. పండుగ దుర్గమునందు వారివారికి సత్తువ ప్పటు చూపించెను. దైవవశమున మంత్రికుమారుడును భీమపాత్రునితో జతయయ్యెను. ఇప్పుడు తేపున్న మహాత్ముండు కొట్టబడగలడని చెప్పెను వీపినిప్పేష్ట ముందొట్లు మునో మాదవల గుంపను కుతూహలమున కొన్ని చిన్నచిన్న పట్లుపట్టినట్లుగా బోధించి యూరక యున్న నాతడు సత్త్వహీనుడు కాడని వదిలివైచెను. మంత్రి భీమపాత్రునకు గోపినాథునకును వలగొలుపక పోయెను గాని యిది యేమి! కన్నుపోయినంగాని పోయిన నెవ్వరుపూట యని యిరువురును దిరస్కరించిరి. మంత్రిని దిరస్కరించిరను నేరము రాజాజ్ఞను అతిక్రమించినది. భీమపాత్రుని రెక్కలు విరిచికట్టుమని యాజ్ఞయిచ్చెను- యింతలో నెవ్వరో తెచ్చిరి. పాత్రులిద్దఱును రెండగ్నిహోత్రములవలె మండుచుండ నిర్బంధము వారియొద్దకే జేరలేకపోయిరి. పేరు చెప్పకుండ నీవు దాటవైచియున్న మంత్రికుమారుడిట్లు రాజానకు మంత్రికి బోధించెను.

ఈభీముని కావరము తీర్పుట కుపాయమిది. కొన్నినాళ్లు జరగినది మఱచినట్లు నటించి యొక్కనాడు వనకు వాయవ్యదిక్కున నున్న కొండరాళ్లపై ఆగడము చేసెనని పేరుపెట్టి, భీమపాత్రుండు నాయకుండుగా నక్కలదళమును బంపుటయు మహారణ్య మధ్యమున శిలానదీతీరపర్వతము ప్రాంతలో మీరు నడుమనిచ్చి యక్కడను మన మూలబలము దాగ్నుండి పోయి యీయసందర్భస్థలమునుండి వారిని పైబడి రాకుండ నిర్బంధించుట లెస్స. రెండుప్రక్కల నది, యొక్కప్రక్కను గొంపదడి. మనము గట్టివలసిన దొక్క ప్రక్కయే కావున వీరిని బంధించుట మిది యుక్తియని నందను సెలవంపెను. ఈపాయము చెప్పిన పనే యెట్లు చేయు [illegible] యెట్లు చేయుమని మంత్రిపుత్రుడే రాజా [illegible] కటకపురమునుండి వచ్చినవారు కొద్ది [illegible] బద్దిగాలను, సెట్టెలను, [illegible]

పెట్టు పట్టువదిరని యపకీర్తియను. విశ్వాసోపదేశకులై దక్షిణకులు కాదా. కాలవైపరీత్యమున మంత్రికుమారుడు తనకొన్నాళ్ల మాత్ర ముక్కలిలను జక్కలలోఁ బెట్టినాడు. మూడుప్రక్కల మార్గము లేదు. ఒక్కప్రక్క నేవగాలి గల మంత్రికుమారుని యాజ్ఞ మాత్యము నుండి పోవుచుండె నక్కలసమున్నది. మతినుమీఁది దండనములు తాళ్లకట్టలును గలవు. పాత్రునకు నూఁచుటలేదని తెలిసెను. చిక్కి దూరమార్గముల వెదకించెను. ఏఁటబడియాలి యప్పటికేగిన నేమగునని కొందఱు, కొలువు దాటుట చుట్టుత్రోవ లోయదిగిపోవచ్చునని కొందఱు- యాలోచనము- తలఁపోఁగ- భీమపాత్రుఁడు చెట్లలోనుండి నాటితీసి మోకులు కగ్గములు పేనుచుండుఁడు, ఆఁకలికిఁ గాయలు నాకులు నములుచుండుఁడు, ధైర్యము విడువకుఁడని యందఱకు బోధించెను.

మంత్రిపుత్రుఁడిట్టిదొక సాహసమునకు దిర్పి తిమాహ పాత్రవర్గము తినకుఁ జిక్కఁ జిక్కునని పెట్టి యూహ చేసెను. ఒక్కనాఁటి నిండు వెన్నెలరేయి వేయి యడుగులలోతుగల లోయయందును కమకాలముగా నున్న యొక్క మద్దిమ్రానుకు చేర్చియుంచిన పగ్గములఁ జేతఁగట్టి గజమునకు జను దూరములో నళ్లు ముక్కలు మెట్లుగా త్రవ్వికొనుచు గోపీనాథపాత్రుఁడు ముందు, తర్వాత భీమపాత్రుఁడు త్రాడు చక్కఁజేయుచు- ఒక్కరొక్కరొక్కరుగ వందలుగ దిల్లవారునప్పటికి ప్రాంతలోనుండి వంతెనయుండిగ దిగి రాజగిరి మార్గము కట్టించి తమవారిని నడిపించెను. పురముచేరి కోపముతోఁ గత్తులు దూసికొని మంత్రిని నివాసమునకు వచ్చిపోగిరి. ముందు భీమపాత్రుఁడు భీమునివలెఁ గర్జించుచు నుఱుకుచుండెను. అల్లంతదూరమున దుర్గమావిరది తలంపు ప్రాకారము నుండిపట్లు కనుగొన్నది. మంత్రి యొక్కడ దాగెనో సంతసించిరి. గుడగుడ వడవడపోయి పాత్రునిచేయి పట్టుకొని "నాకంత్రిని చెప్పుము" అని యొప్పినది. నిర్మించి కేవలచ్చిన దని [illegible] అక్క [illegible]

నీ తెల్లు దానికి మూలము? నాచేత ధిక్కరింపఁబడు చున్న మంత్రికుమారుఁడు నీకు నీవారు వానున్న దిక్కుఁబోయినపుడు నాకొంపడినబెట్టి చెఱలో వైచినాఁడు. అతనిగంత్రి యిపుడు రాజు. అతఁడు నీచెంతకే వచ్చినాఁడు. నేనిప్పుడు గద్దెనెక్కయున్నవాఁడను.

పాత్రుల కిట్టుల నీవాటలు మలుపులనతె వినఁబడినవి. చెఱసాల గుమ్మముకడకు వెళ్లి నిలిచిరి. తలుపులు తెఱచినను ద్వారపాలురు మిన్నకుండిరి. తిరుగఁబడిన మంత్రిభటులను మ్రాకము నఱికిరి. పంచనుని బైటికిఁ దీసిరి. రాజభవనమునకుఁ గొనివచ్చి దానిచుట్టుఁ గటకబలమును గావలియుంచిరి.

మంత్రిపుత్రుఁడు మోసపోయి తిరిగి యుంతలో వచ్చెను. తనయత్నము వ్యర్థమయ్యెనని చింతించెను. భీమపాత్రుని శౌర్యము లోకములకు విదితము కాఁదొచ్చెను. ఒక్కఁడు సర్వోత్కృష్టుఁడుగా నున్నాఁడనిరఁ గొందఱు మన మెచ్చుకొనుచు. మంత్రికుమారునకుఁ దోఁపలేదు. పిల్లి పులి నేమిచేయఁగలదు. గాని, నక్క సింహమును జంపినదిగదా! నమ్మఁగూడదు. ఒక యవిశ్వాసియగు భృత్యునిచే నిద్రించు చంద్రుని ముక్కునొద్ద ఏదో వాసనచూపి చంపించెను. తర్వాత, మల్లవరిగి మొదలగు నగముల్ని ములలో, దిరుగ భీమపాత్రుఁడు చిల్లంగిపెట్టి జనులఁ జంపునని ప్రవాదము పుట్టించెను. రాజా రీతఁడే చంపినాఁడని లోకులు నమ్మిరి రాజకృతిపొందిన మంత్రి గారాబకాఁడయ్యెను. మంత్రికుమారుఁ డిపుడు నిరంకుశుఁ డయ్యెను.

భీమపాత్రునిబట్టి బహిరంగస్థలమున జంపునట్లు తగవు పుట్టించెను. ఎంత చెప్పినను పాత్రుని సత్యవాక్యము లెవ్వరును నమ్మరైరి. తుదకు రెండు సింహములను బోనులలోఁ బెట్టి తెప్పించి పాత్రుని వానికగ్గపఱచి చంపుటకు యత్నించిరి. చూడవచ్చిన జనమంతయు కాని యెల్లవారికిఁ గనుపులు గరఁగిపోవు మన్నవి. కట్టుబట్టతోఁ బాత్రుని రంగమధ్యమును జనఁ బ్రోసిరి. సింగముల బోనులు తెఱవఁబడవని మంత్రికుమారుఁ డాజ్ఞాపించెను. గాని పిల్లిమూసలోఁ గంటకట్టు పెట్టక కనఁబడలేదు. మంత్రికుమారుఁడు మిడిచ్చి బోనుకడ నిలిచె ఈ తెఱచినుండు తెఱచినవాఁడని వాఁడనెను. వాని భయము నేను దెలుపువని పాత్రుఁడు మంత్రిపుత్రుని సాగఁబిలిచి పట్టుకొని మీఁదికెత్తి యీ దుర్మార్గుఁడే చెప్పినాఁడు. నే నెఱుఁగను. నన్నింతకుఁ దెచ్చినవాఁడే దుష్టుఁడే. పీని నడిగి సత్యము తెలిసికొని పిమ్మట నన్ను వధింపుఁడు. లేదా వీనిని మున్ముందు నేనే యీసింగముల నోటఁ బెట్టెదనని చెప్పెను. ధర్మాధికారి తప్ప నక్కడ నుండెడు వారందఱు మెచ్చిరి. మంత్రితనయుఁడు మొదటనుండియుఁ దన దుష్కృత్యములను వివరించెను. అప్పు యసత్య మెంతటి సత్యమునకైన నెంతకాలము దాగినది. అని యెల్లవారు వింతపడిరి. మంత్రి తలవంచెను. అతని కుమారుని ప్రాణములు పోయినవేమో యంతలోఁ గోటలోనుండి గోపీనాథపాత్రుఁడు రాధ, దుర్గ, దేవుడ్యముఁ బయలుదేరి యక్కడికి వచ్చిరి. కాలమొక్క తెప్పపాటులోఁ దాఁటుచు జరుగును. ఎంతపని వచ్చినది. రెయిన్నాయనరి. మంత్రికుమారుని కుతంత్రములను తెలియివచ్చిన మంత్రిని నిందించిరి. దుర్గకు రాజ్యమిచ్చిరి. కేవల భీమపాత్రుని వలచియున్న నదినితో నామెకుఁ బరిణయము చేయించిరి.

తన మాభిగానపు శాల్తికి దుర్గయే తెచ్చి గోవాగనుల గోపీనాథపాత్రునితోఁ బెండ్లిచేయించెను. భీమపాత్రుఁడు రాణియొక్క [illegible], గుణవంతుఁడు. [illegible] లీనుఁడు, బలశాలుఁడు సుసహాయుఁడు నగుటచే మంత్రికుమారాది దుష్టవర్గము జేష్టలు మలనాయమయ్యెను. దుర్గకుఁ దంత్రి దుష్టమంత్రి మొగుద్వైన విచారము తప్ప కేటఁపుచాయము లేదండెను.

భీమపాత్రుఁడు జన్మభూమిపై తమలోని [illegible] మునఁ జంపుమనిచేఁ దను రాష్ట్రీయులకుఁ గలిగిన సర్వాధి తను బొఁగొట్టి తన దేశప్రజను స్వాతంత్ర్య సభ్యునుగాఁ జేయఁగలిగెను.

(తెంపైవి సావదాని తెగదెలము.

ద్రావిడ భాషలు

[మహాభాష్యం సుబ్బారాయుడుగారు బి. ఏ. ఎల్. టి.]

ద్రావిడజాతివారు దేశమంతటను వ్యాపించి యున్నారు. కాని వీరందరును ద్రావిడభాషలు మాట్లాడుటలేదు. ఉత్తరదేశమందు వీరు చాలమంది ఆర్యులతోకలసి తమ జాతి ప్రత్యేక వ్యక్తిత్వమును గాపాడుకొన్నను కేవలము ఆర్యుల భాషల నవలంబించి తమ భాషలను కోల్పోయిరి. ద్రావిడులే, ద్రావిడ, ముండా యను నీరెండు భాషా కుటుంబభాషలను మాట్లాడువారు. ఈ ద్రావిడులు స్థూలశరీర సామ్యత్వము గల వారగుటనుబట్టి వీరి భాషలకుగూడా పరస్పరసంబంధ ముండునేమోయని కొందరు పండితులు అభిప్రాయపడిరి. ఏతదభిప్రాయానుసారము పూర్ణమైన పరిశోధన ప్రభుత్వమువారు మనదేశభాషాపరీక్షణచేసి యిప్పుడు చూడగా, నిట్టి యభిప్రాయమున కాధారము లేదనియు, ఈయూహ సాధువు గాదనియు, సిద్ధాంతము చేయబడినది. సంధి ప్రకరణముగాని, శబ్దరూపముగాని, శబ్దజాలము గాని, దీనిని చూచి న ద్రావిడభాషలకును, ముండాభాషలకును సంబంధ మేమియును కనబడదు. ఈ వ్యాకరణ, లింగభేదసూచన, విభక్తులు, కర్మక్రియల సంబంధసూచన, సంఖ్యావాచకప్రకరణము, క్రియారూపములు, బహ్వర్థసూచన, శబ్దజాలమూ, అను వీటి యన్నిటియందును యీరెండుభాషలకును వ్యత్యాసము కలదు. యీరెంటికినిగల కొద్ది సామాన్య ధర్మములును ప్రపంచమందు ఏరెండుభాషలకైనను ఉన్నవి. ద్రావిడులు జాతిభేదరహితులయ్యును, విభిన్నమైన భాషలచే ద్వితీయ మెట్లు మాట్లాడ సంభవించెనదో జాతితత్త్వశాస్త్రవేత్తలు చెప్పందదురుగాక. భాషాతత్త్వశాస్త్రవేత్తలు ద్రావిడ భాషలని యను వాటిని మనము ఇక పరిశీలించెదము. ఈభాషలు దక్షిణ యిండియాయందును, మధ్య యిండియా కొండలందును వాడబడుచున్నవి. రెండుభాషలు ముండాభాషల కెదురుపొరుగున చోటానాగపూరు, సంతాల్పరగణాలయందును యున్నవి. బ్రాహ్వీ యను మరియొకటి బెలూచిస్థానమందున్నది. దక్షిణ యిండియాలో వాడుకయందున్న రెండు గొప్ప భాషల వారిగియు సంస్కృతగ్రంథకర్తలు యీభాష నెరగరైరి. దక్షిణ యిండియాయందు ఆంధ్రభాషను (ప్రస్తుత తెలుగు) ద్రావిడభాషను (ఓ.కి.భి.వి) వీరెరుగుదురు. ఇప్పటి వాడుకభాషల విభజన యీరీతిగా యున్నది.

భాష	మాట్లాడు జనసంఖ్య (1901జనాభా)
1 ద్రావిడభాషలు.	
తమిళము—	16, 525, 500.
మళయాళం—	6, 0 29, 304.
కన్నడము—	10, 365, 047.
కొడగు—	39, 191.
తూలూ—	535, 210.
తోడా—	805.
కోటా—	1, 300.
కురుఖు—	592, 351.
మాల్టో—	60, 777.
2 మధ్యభాషలు. గాండు, కొండు కుఈ—	1, 123, 974.
3. ఆంధ్రభాషలు.	
తెలుగు—	20, 698, 872.
కంధు—	494, 099.
కోలామి—	1, 805.
4 బ్రాహ్వీ—	48, 589.
మొత్తము	56, 514, 524 మంది.

ద్రావిడభాషల ముఖ్య సామాన్య లక్షణములు. చెన్నపురరాజధానీ పరిపాలన యను చిన్న శాస్త్రమునుండి ఎత్తి వ్రాయుచున్నాను. "ప్రాణము లేని వస్తు" పులపేళ్లను, జ్ఞానములేని జంతువుల పేళ్లును, ద్రావిడభాషలందు అనుపాదర్గకంబులందు రు. స్త్రీ పుం లింగ విభక్తులు, ప్రథమపురుషైకవచన సర్వనామములందును, ప్రథమపురుషైక వచన సర్వనామములు కలుపుటవల్ల పుట్టిన విశేషణములందును, ప్రథమపురుషైకవచనక్రియలయందును గానవచ్చును. తక్కిన చోట్ల మగ, ఆడు అను ... పదములు ప్రత్యేకముగా వాడుటవల్ల లింగభేదము తెలియును. యీభాషలయందు నామముల రూపము విభక్తి ప్రత్యయములచే సిద్ధించును. ... కములును, విభక్తులు వీలగు యంత్రక ప్రత్యయములును రూపసిద్ధి కలిగించును. అనావశ్యకములను ... నము అయిదు. ఆదిష్ట ప్రత్యయములకు బదులు అంతస్థప్రత్యయముల వాడుక కలదు. విశేషణములు లింగవచన పురుషములు లేవు. ఇండోయూరపియను భాషలకును, వీటికిని గల ముఖ్యమైన భేదలక్షణము యీవిధవరీతిని యున్నది. వీటియందు విశేషణములకు గాను శబ్దకాన జన్యక్రియా రూపములు వాడుదురు. కీడైనంతవఱకు విశేషణములనబడు గుణవాచకవిశేష్యముల వాడుక మాని వేయుదురు. యీభాషలకును ముండాభాషలకును, సమానముగా నొక్క విశేషగుణమున్నది. అది యేదనగా ఉత్తమపురుష బహువచనరూపములు రెండుండుట. మేము, మనము యనునట్లు. యీభాషలందు కర్మణిప్రయోగము లేదు. 'పడు' అను పదము మొదలగు వానిచే ఆయర్థము తెలియజేయబడుచున్నది. పడయున్నారం అనుభవించుట యని అర్థము. ఇండోయూరపియను భాషలకు విలక్షణముగ వీటియందు సహాయ్యకము అవ్యయములుగా - కృత్క్రియారూపములు వాడుకయందున్నవి. వీటియందు వ్యతిరేకార్థమందు క్రియారూపములు ప్రత్యేకముగా నున్నవి. ... చెడుటకు లెక్క ... వ్యర్థక క్రియారూప విశేష్యములను వాడుదురు. ఈవిశేష్యములు, ఆయా క్రియారూపములకు సర్వనామములను కలుపుటవల్ల సంభవించుచున్నవి. యః ఆజగామసః యనుటకు వచ్చినవాడు, యత్ప్రీణాతి సః యనుటకు సంతోషింప జేయువాడు మొదలగు మొత్తముగా ఈభాషలందు వాడుచున్నారు.

తమిళము

దక్షిణయిండియా యందు మైసూరు తూర్పు కనుముల వద్దనూ పశ్చిమముగను చెన్నపట్నం వద్దనూ ఉత్తరముగనూ తూర్పుకనూ యీభాష కలదు. అరవమను దీనికి నామాంతరము. సింహళద్వీపము ఉత్తరమున యీభాష వాడుకయందున్నది. 1901 జనాభా ప్రకారం సింహళీయులు అరవవారి సంఖ్య 954, 635. యింకా యితర ప్రదేశములందు (బర్మా, సౌరా, సుమత్రా) కూడను వీరు కూలీలుగా వ్యాపించియున్నారు. దేశమందంతటనూ వీరు చిన్న చిన్న ఉద్యోగములకు నౌకరీలకు చెదిరి యున్నారు. ద్రావిడభాషలలో నిది మిక్కిలి ప్రాచీనమైనది. మిక్కిలి గొప్పది. మిక్కిలి సుసంబద్ధమైనది. దీని శబ్దజాలము మెండు. గ్రంథరచన మిక్కిలి ప్రాచీనకాలమునుండీ యున్నది. దీనియందు విస్తారమైన వాఙ్మయమున్నది. గ్రాంథికభాషకు పూర్ణమను నర్థము గల షేను అని పేరు. వాడుకభాషకు మోటు యను నర్థము గల కొడుము తేక కొదూను యని పేరు. వ్యవహారభాషా విశేషరూపములు పేర్కొనదగినవి చాలతక్కువ. 'తమిళ' 'ద్రావిడ' యను రెండు పదములును ద్రావిడ (ళ) యను పదముయొక్క వికృతములు. ఈభాషకు ప్రత్యేకలిపి కలదు.

మళయాళము

తమిళమునకు మళయాళము సోదరశాఖ. తొమ్మిదవ శతాబ్దమున నిది యుత్పన్నమైనది. మలబారు తీరమందు దీని ప్రచారము. కూర్గులో వాడుక యందున్న యెరవా యనునది దీని విశేషరూపము. దీని ముఖ్యలక్షణము లేవియనగా (1) క్రియారూపములందు పురుషము సూచించు ప్రత్యయములు

కొన్ని జనసంఘములందు తప్ప, నశించుటయునూ (2)సంస్కృతమునుంచి గ్రహించబడిన పదములసంఖ్య విస్తారముగ నుండుటయునూ అయి యున్నవి. దీని యందు గొప్ప వాఙ్మయమున్నది. దక్షిణ ఇండియా లో సంస్కృత పుస్తకములు వ్రాయుట కుపయోగించెడి గ్రంథలిపియే దీని లిపియును అయియున్నది.

కన్నడము

ఇది మైసూరునందునూ, దాని దగ్గరనున్న జిల్లాలందును, బొంబాయి రాజధాని దక్షిణభాగమందును, వాడుకలో నున్నది. దీనియందు కూడా గొప్పవాఙ్మయము న్నది. దీని లిపి తెలుగులిపికి మిక్కిలి సంబంధించినది. దీనికి రెండు విశేషరూపము లున్నవి. బడగా, కురుంబా యను నీరెండునూ నీలగిరులందు వాడుకలోనున్నవి.

కోడగు

కూర్గునందు భాషయయిన కోడగు యను నది కన్నడభాషా విశేషరూపమని కొందరు పండితు లభిప్రాయపడుచున్నారు.

తులు

దక్షిణకనరా జిల్లాలో కొంతభాగమందు వాడుకలో నున్న తులు యను భాషకునూ కన్నడమునకునూ మధ్యస్థమై కోడగుయున్నది.

తోడ, కోట

నీలగిరులందు కొన్ని జనసంఘము లీరెంటిని మాట్లాడుదురు.

కురుఖు

చోటనాగపురమందునూ, దాని సమీపమందలి మధ్యపరగణాలయందునూ ద్రావిడజనసంఘములచే కురుఖు లేక ఒరాయోను అనుభాష మాట్లాడబడుచున్నది. ఇది ద్రావిడభాషలలో ప్రాచీన తమిళముతోను ప్రాచీన కన్నడముతోను సంబంధించియున్నట్లు మరి దేనితోను సంబంధము లేదు. మాలెరులనూ, తాము నర్మదాజిల్లానుండి యిప్పటికి వచ్చినట్లు వారే చెప్పుదురు. ఒరాయోను జనులకు సంబంధించిన మాలరులను జనసంఘము.

మాల్టో

ఉత్తరమున గంగాతీరమున రాజమహాలులో నున్నారు. వీరిభాష మాల్టో యీ రెంటియందును వాఙ్మయము గాని, వర్ణక్రమము గాని లేదు రోమను లిపి యిప్పుడు వాడుకయం దున్నది.

గొండు

మధ్యయిండియా కొండలలో నీభాష వాడుకయందున్నది. గొండు లనేకులు తమ స్వభాషను విడనాడి ఆర్యభాషల నవలంబించిరి. నిజమైన గొండుభాష ద్రావిడ ఆంధ్రభాషలకు మధ్యస్థమైనది. దీనికి యనేక విశేషరూపము లున్నవి. దీనికి లిపి లేదు. వాఙ్మయము లేదు.

తెలుగు

ఆంధ్రభాషలలో ముఖ్యమైనది తెలుగు. చెన్నపట్టణమునుండి, ఒరిస్సావరకునూ తూర్పుయిండియాయందు దీని ప్రచారము. నైజాము రాజ్యమందు తూర్పునను, మధ్యపరగణాలయందు దక్షిణముగా చేరావరకునూ గూడ దీని వాడుకగలదు. దీనియందు గొప్పవాఙ్మయమున్నది. దీనిలిపి దేవనాగరీలిపిని సంబంధించియున్నది. (2) అనేక వక్రరేఖ లుండుటకు (1) ఒరియాయందువలె, తాటియాకుల మీద పూర్వము ఘంటములతో నిది వ్రాయుట కారణము.

కంధు

కంధు లేక కుయీ యనునది ఒరిస్సాలో కొండవాళ్ళు మాట్లాడుభాష. యిదిన్ని

కొలామీ

కొలామీ యనునదిన్ని యింకను వేరొకటవి కొన్ని చిన్నభాషలునూ వృద్ధి చెందలేదు.

బ్రాహూయీ

బ్రాహ్వీ యనునది వృద్ధి పొందక పోయినను బెలూచిస్థానుమధ్య మున్నత ప్రదేశమందు నాటికలో నున్నది. ఇతరసంపర్కము లేకపోవుటచే విశిష్ట స్వతంత్రవ్యక్తి పొందినది. యీభాష మాట్లాడువారు జాతీయమందు ద్రావిడులకు సంబంధమేమియూ లేకపోయినను, యీభాష ద్రావిడభాష యనుటకు సందేహము లేదు. జాతివ్యుత్పత్తిశాస్త్రవేత్తలు ద్రావిడభాషలు మాట్లాడెడుజనులు యిండియాకు యేమార్గమున వచ్చిరో యింకనూ నిర్ణయించలేదు. కొందరు వీరు వాయవ్యమూలనుండి వచ్చిరనియు మరికొందరు యిప్పుడు ఇండియను సముద్రముచే ముంచివేయబడిన పూర్వపు లెమూరియాఖండము నుండి దక్షిణమార్గమున వీరు వచ్చిరనియూ చెప్పుదురు. లెమూరియాఖండ మనునది ఊహాకల్పిత మయినది. వాయువ్యము నుండియే ద్రావిడులు ఇండియాకు వచ్చినయెడల, బ్రాహూయీలు కడపట వచ్చినవారు లేక దక్షిణమునుండియే ద్రావిడులు ఇండియా ప్రవేశించిన యెడల బ్రాహూయీలు కొట్టమొదట వచ్చిన వారగుదురు. ఏవిధము చేతనైనను వీరిని పరీక్షించిన యెడల నిజమైన ద్రావిడుల జాతీయత్వము తెలియును. తక్కిన ద్రావిడులు ఇతరప్రాకృత జనముల సంపర్కము చేత సంకరులైరి. ముఖ్యముగా ముండలు వీరు కలిసికొనిరి. ఇట్టిసంకరము జరిగినదని భాషాయుపాధ్యాయుల వల్ల తోచుచున్నది. ఇక పరిశీలనముల కర్హమైనవి యున్నవి.

సమాప్తము

ఆంధ్రశబ్దచింతామణి

[చిలుకూరి నారాయణరావుగారు యమ్. ఏ. యల్. టి.]

(గతసంచికానుబంధము)

3. 'అస్తిరనుబంధకో స్వార్థేప్రత్యయేష్వపి తథా కర్తరి" యను సూత్రము ప్రకారము 'అస' ధాతు గకమునకు 'కల' యను వనుబంధము భవిష్యదర్థమున విధింపబడుచుండగా కొందరిమతమున 'పలుకును' 'చేయుదుర్' 'ఆస్వాదింతున్' అని యీరీతిగానే రూపములు కానవచ్చుచున్నవి. ఇది వన్నయ మతమునకు విరుద్ధము—అన్నయ 'కలా' వను బంధమును వారలేదు. దీనికి (2) క్రిందవ్రాసినదే సమాధానము. 'కలా'నుబంధము మేవిధియనియు పంతులవారు చూపిరి యనువాదములనియును తెలియుచున్నది. ఉదాహరణములు పెక్కులగుటచే కొన్నిటినే యిచట వ్రాసెదము.

ఆది vii. 31 "[illegible]

[illegible]"

సభా i. 285. "అయినను నీవచనంబు సేయంగలవారము"

అర iii. 364. "విశేషముఖంబుల్ గావింపుచు వమ్మనుజాళి గావంగలవారమేము గౌరవయుక్తిన్" (తద్ధర్మము?)

4 "అద్యః క్రియాసుభూతార్థ ద్యోతనమాద్యగం విజానీయాః"

"సర్వత్రాప్యత్వాభ్యర్థమ్ క్షేపణం యస్య్రదుత కృతికేద్యః"

ఇందు మొదటిదానిని బట్టి పదాదిని [illegible] గున యకారముండునని తెలియుచున్నది. [illegible] దవదానిని బట్టి ప్రకృతప్రకృతికముల కంటె [illegible] గు యకారమున కచ్చుకలె వంతటను [illegible] నని [illegible] చెప్పబడినది, [illegible]

యహోబలుడు చెప్పియున్నాడు. అప్పకవి పాఠములో, "అవ్యయ క్రియా సుభూశార్థ జ్యోతిషామద్యకం వినాసర్వః" అను దానికి బదులుగా "అవ్యయ క్రియాసుభూతాద్యర్థ సముద్యోతిషం వినాసర్వః" అని యుండుటచేతను దీనియందు తెనుగుపదముల యాదిని యకారము చెప్పబడక పోవుటచేతను "వర్ణ్యక్రామ్యత్యార్ద్యం క్షేయం యుష్మత్సమప్రకృతికేభ్యః" అనువాతమే లేకుండుట చేతను, అప్పకవి పాఠమే మేలైనదని యహోబలుని వాదము. ఇందుచేతను వీరేశలింగముగారు పైన చేసిన యాక్షేపణము కూడ నిలువలేదు.

పై కారణముల వలన వీరేశలింగము గారివాదము నిరస్తమయినదని తెలియకపోదు. కావున నన్నయభట్టే అనగా 11వ శతాబ్దపువాటి వైయాకరణుడే ఆంధ్రశబ్దచింతామణిని వ్రాసియుండవలెనని తెలియుచున్నది. కాని పై యాక్షేపణలు మాత్రము నిరస్తము లయినవని చెప్పినంతనే నన్నయ చింతామణిని చెప్పుటకు వీలులేదు. ఇతరాక్షేపణలను మరికొందరు చూపవచ్చును. వానిని కూడ త్రోసిరాజుచేసిన గాని నన్నయకును చింతామణి కర్తృత్వము స్థిరపడదు. వీరేశలింగముగారు తమదృష్టిలో బరిశీలించి దోషములని తామనుకొనిన వానిని ప్రకటించినారు. వారు వ్రాసిన కాలముతరువాత నేను 11వ శతాబ్దపు భారతభాగమునకు విపులముగ శబ్దసూచిక సిద్ధము చేసికొంటిని. దానియందే పదమును శబ్దవ్యాకరణరూపమును వదలి చేయలేదని నానమ్మకము. ఏపద మెచ్చుపెచ్చుకొన్ని సార్లు వచ్చినదో సంపూర్ణముగా నిర్ణయించితిననియే నమ్ముచున్నాను. ఆశబ్దసూచిని బట్టి మాత్రముగ ఆంధ్రచింతామణిలోని సూత్రములను విమర్శింపదలచుచున్నాను. ఇది క్రొత్తమార్గము. ఇంతవరకును ఆంధ్రలోకములో లక్షణమును బట్టి లక్ష్యములను పరిశీలించుట యనువాడుకైయున్నది. కాని వైయాకరణులు [illegible]

యున్నారు. కాని దాని నభ్యసించువారు వ్యాకరణమునకు శాసించు నధికారము నిచ్చుచున్నారు.

అయిన వ్యాకరణము శాస్త్రము కాదా? దాని సూత్రముల ననుసరించి భాష నభ్యసింపవలసినదేమి లేదా? అని పండితలోకమంతయు నడుగుచున్నది. వ్యాకరణమును నది పూర్వపులాక్షణికుల, గ్రంథకర్తల, భాషామర్యాదల నొకచో చేర్చి పెట్టినది. పూర్వపుమర్యాద నొకప్పుడు క్రొత్తమార్గము నవలంబించుట భాష యందు కాన్పించకపోవుచున్నది. నాగరికతయందును, ఆశయములయందును, గల మార్పు తెలిసిపోవుచున్నది. కావున పూర్వుల ప్రయోగములను తీసి, వానికి సూత్రముల నేర్పఱచి, వారిమాదిరి వైయాకరణులు మనకు బూనినారు. భాషాసాంప్రదాయము సరిగా సాగుటకు వారి యాజ్ఞలను తిరుగులేనివానిగ శిరసావహింపవలయును. ఇంతవఱకు వ్యాకరణమును శాస్త్రముగా గ్రహింపక తప్పదు.

కాని శాస్త్ర మసంపూర్ణమయినప్పుడు, పూర్వులను నప్పుడెప్పటివారో నిర్వచింపక యున్న కాలములవారికి నానామును పెట్టుచున్నప్పుడు, కొందఱిని మాత్రమే యా పూర్వులక్రింద పరిగణించి తక్కినవారిని వదలివేసి సూత్రముల నిర్ణయించునప్పుడు అనగా శాస్త్రమునందే యసందిగ్ధములగు విషయములు కాన్పించుచున్నప్పుడే శాస్త్రనామమున వర్తించినంతమాత్రమున నది శాస్త్రము కానేరదు. శాస్త్రము నప్పుడు మనము సవరించుకొని యప్పటిను దాని యాజ్ఞలను మన్నించుట యుక్తము. ప్రాకృతభాషలనియు, సంస్కృతభాషలనియు, భాషలను రెండువిభాగములుగా మనము విభజింపవచ్చును. సంస్కృతము, గాథిక్, హీబ్రూ, మొదలగుభాషలు మృతభాషలు అనగా నవి ప్రచారములో లేనివి కావు. కానియందలి గ్రంథముల నవి చదువుచున్నాము. దానియందు ప్రాచీన్యమున్న గ్రంథము [illegible] ప్రయత్నించవచ్చును. కాని [illegible]

మఱి మార్పులు కలుగవు. స్థిరముగా నాభాషలు నిలిచియుండును. అందుచేతనే వానియందు సంపూర్ణ వ్యాకరణములు బయలుదేఱుటకు వీలగుచున్నది. ఒకసారి యొక వైయాకరణుడు కొన్ని లక్ష్యములను లక్షణములు వ్రాసి ముగించిన తరువాత వానిలో [illegible]లను పూర్తిచేయవచ్చును. కాని సజీవభాషలు నిత్యమును మారుచున్నవి. ఈమార్పు స్వభావసిద్ధముగా గోచరముకాదు. కొన్ని సంవత్సరము లయిన తరువాత గాని యామార్పులు స్పష్టముగా తెలియవు. మార్పులు కలిగిన కొలదియు శాస్త్రమును వృద్ధిచేసుకొనుచుండవలెను. ఆవృద్ధియే శాస్త్రము తరువాతివారి కవశ్యము ననుసరణీయము. కాని మార్పు నంగీకరింపకుండుట వివేకము లేనివారి లోపము. [illegible] నప్పుడు జీవించి [illegible] వయస్సువారికి [illegible] దశ. ఒకే నామముతో వ్యవహరింపబడుచున్నాను. జనులు నన్ను అప్పటివానిగనే తలంచుచున్నారు. కాని యిప్పుడు తొల్లి [illegible] వాడనై యుండినవాడ నిప్పుడు మాటలను స్పష్టముగ నుచ్చరించుచున్నాను. ఒకప్పుడు [illegible] నిప్పుడు కొండలను స్వతంత్రముగా నాపదలను నిర్వహించుకొనుచున్నాను. అప్పుడు నాకు దురితములకు పశ్చాత్తాపము నాకిప్పుడు [illegible]లేదు. ఈరీతిగా నాశరీరమును నే నాలోచించికొనినచో నేదే [illegible] బాలుడనైనా నే ననుసందేహము నాకు కలుగుచున్నది. అట్లే సజీవభాషలును. 11-వశతాబ్దమున భాషను రచించిన వారికిని నేటికినిగల భేదము సూక్ష్మదృష్టికి గాని గోచరముకాదు. ఆశ్చపరీక్షవలన గాని యట్టి భేదములు పొడకట్టవు. మృతభాషలు మృతశరీరముల వంటివి. మృతశరీరమును ద్రావకములలో నుంచి కాపాడవచ్చును. ఆశరీరమునం దెన్ని యస్థులున్నవో, శరీరయంత్రము నెట్లు నిర్మింపబడియున్నదో, [illegible] విశ్లేషింపవచ్చును. దానితో మన యిష్టానుసారమట్లు చేయవచ్చును. కాని [illegible] మఱి వృద్ధి పొందింపలేము. ఉన్నదానినే తరిగించి కాపాడుకొనచుండవలసినదే. మృతభాషలును నట్లే. దానియందలి పదజాలమును తప్ప నితరము గ్రాహ్యముకాదు. దానివ్యాకరణము మృతశరీరమునుంచిన ద్రావకము వంటిది. దానికి వృద్ధిలేదు. కావున మృతభాషలయందువలె సజీవభాషలయందును నానాటికిని శాస్త్రము నంటిపెట్టుకొనియుండిన తప్ప సంపూర్ణశాస్త్రము బయలువెడలదు.

సజీవమగు వ్యాకరణశాస్త్ర మట్లు సకాలమున నానాటికిని పొందలేదు. ఇట్లుగాక ఇప్పుడు పుట్టిన శాస్త్రము ముందువచ్చువారిని శాసింపగలదు గాని, అదిపుట్టుటకు పూర్వమున్న గ్రంథములను శాసింపజాలదు. 16-వశతాబ్దపు వ్యాకరణము 11-వ శతాబ్దపు గ్రంథము నెట్లు శాసింపగలదు? ఈశాస్త్రమే యాదేశమును పూర్వపు ప్రయోగములవంటివి గ్రహించికొని తన్ను తాను సవరించుకొనుచుండవలెను. కావున వ్యాకరణము కరీతిగ నవగా పూర్వపువారి మార్గమును ముందువారికి చూపింపగలిగినంతవఱకే శాస్త్రమగును గాని, యీ నిబంధనల నతిక్రమించినచో నది యాధికారమును మీఱి [illegible] నదికానవలె ననుసరణీయము కాజాలదు.

వైయాకరణు లంగీకరించినవారందఱును స్వీకరించిన విషయములను సులభముగ గ్రహింపకపోరు. భాష మారుచుండును. అందలి పదములును, వ్యాకరణములును, వర్ణాదేశ, వర్ణాగమ, వర్ణలోప, వర్ణవ్యత్యయములను బొంది క్రొత్తరూపములు బొందుచుండును. అట్టి మార్పుల నొందునప్పుడు ఉచ్చారణయందు కష్టముగ దోచునట్లు వ్యాకరణమందు సౌలభ్యముకలుగునట్లు చేయబడును. దీర్ఘమగు రూపములు పలుకునప్పుడు కాలహరణము చేయుచుండును గాన నూహను శీఘ్రముగ దెలుపుట [illegible] బడుచుండును. అట్టి మార్పులుగల పదములను రూపములబట్టి యేరూపము మొదటిదో, ఏది తరువాతిదో మనము నిర్ణయింపవచ్చును. గ్రంథములందు మను [illegible] దీనిధానకే యనుసరింపబడు

మండుము. ఇది గాక గ్రంథకర్తలు తమకు ప్రాచీనములగు రూపములనే సాధారణముగ వాడుచుండినను తమ కాలపు రూపములను గూడ వాడక మానరు. సామాన్యముగనందువలన ప్రాచీనరూపములే ప్రయుజ్యమానములైనను తమ కాలమునందు సాధారణములగు రూపము కూడ కొంత కాలమునకు గ్రంథస్థము కాకపోదు. కొన్నింటి కవుల గ్రంథములందే కానబడు రూపము కొన్నింటి రూపములును, తరువాతి గ్రంథములందును కానబడు విలక్షణరూపము తరువాతిదని యూహించగా కాలముబట్టి వచ్చిన మార్పులను మనము తెలిసికొనగలిగియున్నది. అందుచేతనే వ్యాకరణములయందును ఆకాలమునందున్న రూపము నాకాలమువారు గ్రహించుట వచ్చెను. తరువాత కాలపు లాక్షణికులు గ్రహించిన రూపమును బట్టి మునుకటికవుల గ్రంథముల సవరింపఁ గూడదు. అయినను ప్రస్తుతము జరుగుచున్న దని యెఱిగియే; చిన్నయసూరిని బట్టి భారతాది గ్రంథముల సవరించి వేయుచున్నారు. సవరింపఁబడిన యీ ప్రయోగములఁబట్టి చిన్నయసూరిని సమర్థించుచున్నారు. ఇది కేవల మశాస్త్రీయము, దౌష్ట్యము, విపరీతపాండిత్యము, ఈ సవరణలు యాంధ్రలోకమున నిష్పక్షపాతముగ కొంత తెలివివచ్చుచుండుట సంతోషదాయకము.

పైదానినిబట్టి పూర్వప్రయోగములకు విరుద్ధములగు ప్రయోగముల నాదించు సూత్రములుగల గ్రంథము తరువాతిదని చెప్పక తప్పదు. తరువాతి ప్రయోగములను, పూర్వప్రయోగములను గలిపి క్రోడీకరించి సూత్రములు చేసిన వ్యాకరణము తరువాతిదే యగును. ఈ విషయము నాధారముచేసి కాని యేవిశేషలింగములుగా తత్సాన్నిహిత్యమును విమర్శింపఁ బ్రయత్నించినారు. వారి వాదములను సరిగనే యున్నదిగాని, నాదరణీయమాత్రము గాఁగలేకపోవుటచేతనే యింతకును నాంధ్రశబ్దచింతామణి గా [illegible]

మైనవో [illegible] నగు రీతిని తోడ్పడి యాంధ్రశబ్దచింతామణిని నన్నయ రచింపలేదను సిద్ధాంతమును స్థాపింపఁగలదు.

ఈసాహిత్యమునుగూర్చి వ్రాయక పూర్వము కొన్ని యాక్షేపణలకు సమాధానము చెప్పవలయునని గమనించుచు నన్నయ [illegible] కష్టము కొందరు సందేహములతో బాధపడుచుందురు. కావున నాయాక్షేపణలను వానికి సమాధానములను క్లుప్తముగ నీక్రింద పొందుపఱచెదను.

(1) నన్నయభట్టు భారతమును రచింపలేదని మీరనుచున్నారు గదా! ఆభారతప్రయోగములబట్టి చింతామణి నెట్లు పరీక్షింపఁగలరు? దీనికి సమాధానము: నన్నయ భారతమును రచింపలేదని నేను సిద్ధాంతము చేయలేదు. [illegible] బట్టియు నితరకారణములఁబట్టియు భారతమును రచించినది నన్నయ కాక రాజరాజే యని నేను విచారణ చేసి మనవిచేసితిని. ఒకవేళ నన్నయ భారతమును రచింపలేదను సిద్ధాంతమే యుక్తమని స్థిరపడినను నావాదక్రమమున లోపముండదు. నన్నయ రాజరాజు నాస్థానములోనివాఁడనుట స్పష్టము. రాజరాజు సూరిజనుల సహాయముచేఁ దాను భారతము నాంధ్రీకరించెనని చెప్పుటచే నన్నయసూరి దానియందు సహాయము చేసి యుండును. కావున నన్నయకు భారతప్రయోగములే చింతామణి రచనకు నాధారభూతములై యుండును. 11-వ శతాబ్దమునందు పుట్టిన గ్రంథములలో నాంధ్రభారతమే ముఖ్యమైనది. కావున 11వ శతాబ్దపు నన్నయభారతమే ప్రమాణము. కావున 11వ శతాబ్దపు భారతప్రయోగములకు విరుద్ధములును, తరువాతి రూపములు గల [illegible] శబ్దచింతామణియందు నుండుటచే నది 11వ శతాబ్దమునకు [illegible] తరువాత [illegible] పుట్టినదని [illegible]

రూపకసర్వస్వము

1 [భమిడిపాటి సూర్యనారాయణశాస్త్రిగారు]

2 [మహాభాష్యం సుబ్రహ్మణ్యశాస్త్రిగారు]

(గతసంచికానుబంధము)

చైనాదేశపు నాటకములు

నాటకములు నీతిబోధకములుగ నుండవలెను. దుర్నీతిబోధకములగు నెడల నాటకకర్త రాజదండనమునందుటయు గాక తన నాటక మీలోకమున నెంతకాలము ప్రదర్శింపబడుచుండునో యంతకాలము పరలోకమున నరకబాధ లనుభవించునని వారివిశ్వాసము. కథానిర్మాణము, పాత్రబాహుళ్యము, పాత్రౌచిత్యము వీరి నాటకములయందు ప్రఖ్యాతములుగ నున్నవి.

జపాను నాటకములు

కేవల పామరరంజకములు. కావ్యనామమున కనర్హములు. ఇందు నృత్యగాన ప్రఖ్యాతేతివృత్తము లతివిశా[illegible] తక్కిన విషయములన్నియు చీనా నాటక పద్ధతి కనుకరణములు. క్రీ. పె. 805 సం॥ రమున నగ్నిపర్వత ప్రజ్వలనముచే భూమి కృంగిపోవు చున్నపుడొక జపానీయ సుందరి యొకవిధమగు నృత్యవిశేషమును గావించియుండెనని [illegible] భూమి యథాస్థితి గాంచెననియు, నదిమొదలు దేవత[illegible] నాట్యమును ప్రతి నాటకము ప్రారంభమునను గావించుట నేటికిని వారి యాచారముగ నున్నది. వీరి నాటకములు తరుచు చరిత్రాత్మకములు. ఆసియాఖండమున నిండియా చైనా జపానులను మూడుదేశములయందు దక్క నాటకములు లేవు.

ఐగుప్తీయ నాటకములు

వీరు సంగీతమును శాస్త్రముగను నృత్యమును కళాకౌశలముగను అభివృద్ధి గావించిరి.

గ్రీకు నాటకములు

విషాదాంత నాటకములయందలి కథానా[illegible] [illegible] ప్లేటో(Plato) [illegible] గ్రీకు[illegible]

తునితు లెల్లరు తమపూర్వులా [illegible] వ్యాఖ్యాతలు నుండుటయేగాక తాము స్వయముగ ప్రయోగదక్షత గలవారుగ నున్నారు. పాశ్చాత్య నాటకములయందలి కావ్య చమత్కారమునకు యీ గ్రీకు నాటక పద్ధతియే మూలాధారముగ నున్నది. వీరి నాటక లక్షణములు చాలవరకు హైందవ నాటకములనున్ను, ప్రకృతినిన్ని యనుసరించి యున్నవి. నాటక విషయమున గ్రీకు లపరిమిత పరిశ్రమ గావించియుండిరి. నవీన గ్రీకు నాటకములు దేశాభిమాన ప్రేరితములుగ నున్నవి.

రోమను నాటకములు

